

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 09 జనవరి 2023

కూకుట్ల నరసింహకు జాతీయ సేవా పురస్కారం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని అభినందిస్తూ అందజేస్తున్న తెలుగు తేజం జాతీయ సేవా పురస్కారం చెరువుగట్టు గ్రామానికి చెందిన నార్కట్‌పల్లి మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ, ఆదివారం చిట్యాల పట్టణంలో గల శ్రీ రాజరాజేశ్వరి గార్డెన్‌లో పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు చిలుముల బాల్‌రెడ్డి అధ్యక్షతన పూర్వపు తెలంగాణ కవుల చేత అవార్డులను ప్రదానం చేసి సత్కరించారు.

ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామ కో ఆప్షన్ సభ్యులు మేడ జితేందర్‌రెడ్డి మాతృమూర్తి మేడ సుదేష్ణమ్మ (95) వృద్దాప్యంతో శనివారం సాయంత్రం మరణించారు. విషయం తెలుసుకున్న శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఉట్లపల్లి చేరుకొని సుదేష్ణమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు.

భూములు.. మాయం



అధికారుల మద్దతు మాకే ఉంది.. అడ్డుకునే వారే లేరు... పేదలు.. ప్రభుత్వ, అటవీ, రైల్వే భూములు ఏదైనా అక్రమంగా కబ్జా చేయాల్సిందే.. భూములు కనబడితే చాలు.. వెంటనే చదును చేయడం.. ఫినిషింగ్ వేయడం... ఆపై తన పేరుపై మార్చుకోవడం అక్కడి అక్రమార్కులకు పరిపాటిగా మారింది.. మండలంలో ఏ వైపు చూసినా కబ్జాలు.. అక్రమాలు కనిపిస్తున్నాయి... తాజాగా ఆ మండలంలోని ఓ గ్రామంలో భూ నిర్వాసితులకు కేటాయించిన భూమిని మాయం చేశారు. నిర్వాసితులు అక్కడ లేకపోవడంతో దాన్నే ఆసరా చేసుకుని కబ్జా చేశారు. ఇంటి స్థలం సైతం ఆక్రమణ గురి కావడంతో భూ నిర్వాసితులు న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

- భూ నిర్వాసితుల భూములు కబ్జా
- అక్రమార్కులతో అధికారులు కుమ్మక్కు
- న్యాయం కోసం భూనిర్వాసితుల పోరాటం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించేటప్పుడు పీఏపల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామానికి చెందిన 87 కుటుంబాలకు దామరచర్ల మండలంలోని వహీరాబాద్ రిహాబిటేషన్ సెంటర్ వాచ్యతండ దగ్గర సర్వేనెంబర్ 430లో భూ నిర్వాసితులకు భూములు ఇచ్చారు. 1971లో అప్పటి ప్రభుత్వం వ్యవసాయ భూములు, ఇంటి స్థలాల కోసం 515 ఎకరాలు కేటాయించారు. ఇందులో 495 ఎకరాలు వ్యవసాయ భూములు ఉండగా ఒక్కొక్క కుటుంబానికి 5 ఎకరాలు (ఖుష్కీ) చొప్పున పంపిణీ చేశారు. మిగిలిన 20 ఎకరాల్లో ఇండ్ల స్థలాల కోసం కేటాయించారు. దీనికి సంబంధించిన భూనిర్వాసితులకు డి ఫారం పట్టాలు కూడా ఇచ్చారు. ఎనిమిదేండ్లపాటు సజ్జలు, జొన్న పంటలు సాగు చేసుకుని జీవనం సాగించారు. దట్టమైన అడవులు ఉండటం రహదారులు, నీటి, కరెంటు వసతులు లేకపోవడంతో బతుకుదెరువు కోసం వివిధ ప్రాంతాలకు భూ నిర్వాసితులు వలస వెళ్లారు. ఇప్పుడు తమ భూముల కోసం గ్రామానికి వస్తే వేరే వారు కబ్జాలో ఉండి భూ నిర్వాసితులకు భూమిపై రాకుండా అడ్డుకుంటున్నారు. ఇప్పటికే అనేకమార్లు ఇరు వర్గాల మధ్య ఘర్షణలు కూడా చోటుచేసుకున్నాయి. పోలీస్ స్టేషన్ వరకు ఫిర్యాదులు చేరిన న్యాయం జరగలేదు.

515 ఎకరాలు భూములు మాయం

సాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు కేటాయించిన భూములు ప్రస్తుతం మాయమయ్యాయి. 51ఏండ్ల క్రితం కేటాయించిన భూములు నిర్వాసితులు కేవలం ఎనిమిదేండ్లు మాత్రమే అక్కడే ఉండి సాగు చేసుకున్నారు. ఆ తర్వాత వలస వెళ్లడంతో ఆ భూములు పడావుబడ్డాయి. 40ఏండ్లుగా ఆ భూములకు దిక్కు ముక్కు లేకపోవడంతో అధికార పార్టీ నాయకులు కన్నేశారు. దేశ భూములను కబ్జా చేసుకుని కొన్నేండ్లుగా మిర్చి, పత్తి పంటలను సాగు చేసుకుంటున్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న రైతుల పేరు మీదనే అధికారులు పట్టాలిచ్చారు. ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన 20 ఎకరాలను సైతం ఇటీవల అక్రమార్కులు కబ్జా చేశారు. వాటి స్థలం వాచ్య తండా గ్రామస్తులు అమ్మారని బాండ్ పేపర్లు సృష్టించి ఆ కాగితాల ద్వారా రెవెన్యూ రికార్డుల తమ పేర్లపై మార్చుకున్నందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.

న్యాయం కోసం భూ నిర్వాసితుల పోరాటం

తమ కేటాయించిన వ్యవసాయ భూములను తమకు అప్పగించాలని భూనిర్వాసతులు గత కొంతకాలంగా పోరాటాలు చేస్తున్నారు. భూములపై వెళితే భూ కబ్జాదారులు దాడులు దౌర్జన్యాలకు దిగుతున్నారని వాపోతున్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తమ భూములు కోల్పోయామని, అప్పటి ప్రభుత్వం తమకు భూములు కేటాయిస్తే ఆ భూములు అప్పట్లో సాగు యోగ్యత లేకపోవడంతో పొట్టకూటి కోసం వలస వెళ్లిపోయామని, ఇప్పుడు తమ భూముల కోసం వస్తే కబ్జా గురయ్యాయని వాపోతున్నారు. భూములు ఇప్పించాలని భూ నిర్వాసితులు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు కలిసి విన్నవించుకుంటున్నా ఫలితం లేకుండా పోయింది.

మా భూములు మాకు ఇప్పించి న్యాయం చేయాలి
షేక్ మహబూబా అలీ (భూ నిర్వాసితుడు)



ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతే ప్రభుత్వం మాకు భూములు ఇచ్చింది. మా భూములు కబ్జాకు గురయ్యాయి. అధికారులు అండదలలతో కొందరు అక్రమార్కులు భూములను కాజేచేశారు. గత కొన్నాళ్లుగా మా భూముల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగడం లేదు. మా భూములు మాకు ఇప్పించి న్యాయం చేయాలి.

విచారణ చేసి మా భూములు మాకు ఇవ్వాలి
లక్ష్మీనారాయణ (భూనిర్వాసితుడు)



భూ నిర్వాసితులకు ఇచ్చిన భూములను కబ్జా విషయంపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరపాలి. కబ్జాదారులకు ఆ భూములు ఎలా సంక్రమించాయో నిజ నిజాలను తేల్చాలి. క్షేత్ర స్థాయిలో విచారణ జరపాలి. మా దగ్గర ఉన్న డి ఫారం పట్టాలను పరిశీలించి మాకు న్యాయం చేయాలి. మా భూములు మాకు ఇప్పించి ఆదుకోవాలి.

విచారణ చేసి చర్యలు తీసుకుంటాం
బి.చెన్నయ్య ఆర్డీవో మిర్యాలగూడ

భూ నిర్వాసితులకు ఇచ్చిన భూముల కబ్జాపై ఆర్డీఓ చెన్నయ్య ను వివరణ కోరగా ఆ ఫైల్ ను సమగ్రంగా అధ్యయనం చేసి నిజా నిజాలను తెలుసుకొని చర్యలు తీసుకుంటాం. ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తాం.

పోలీస్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి..
నేడు ప్రగతిభవన్ ముట్టడి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ- వలిగొండ

రాష్ట్రంలోని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అవకతవకల వల్ల ఇబ్బంది పడుతున్న అభ్యర్థుల సమస్యల పరిష్కారం కోసం నేడు జరిగే ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు లాంగ్ జంప్ ఈవెంట్స్ కొలతను 3.8 మీటర్స్ నుండి 4.0 మీటర్స్ కు పెంచడంతో వేలాది మంది ఉద్యోగ అర్హత కొల్పుతున్నారన్నారు. రన్నింగ్ కు సంబంధించి 800 మీటర్ల నుండి 1600 వరకు పెంచడం వంటి నిర్ణయాలు చేయడంతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా రన్నింగ్‌లో అర్హత సాధించిన వారందరికీ మెయిన్స్‌లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ, ఎండీ ఖయ్యూమ్, దయ్యాల మల్లేష్, నాయకులు ధ్యానబోయిన యాదగిరి,నాగరాజు రెడ్డి, రత్నం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల చైతన్యంలో యువత ముందుండాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

యువత గ్రామాలలో చైతన్య తీసుకురావడంలో ముందుండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ ఆధ్వర్యంలో స్థానిక నాగార్జునసాగర్ యూత్ హాస్టల్ నందు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత దురాచారాలు, దురాలవాట్లకు దూరంగా ఉండి సమాజాన్ని ముందుకు తీసుకోవడంలో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని యువత మంచి నాయకత్వ లక్షణాలను ఎంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య శిక్షకులుగా వచ్చిన విష్ణు, అనిల్‌కుమార్ మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించినప్పుడే భారతదేశానికి నిజమైన గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ అధికారి ప్రవీణ్ సింగ్, యూత్ హాస్టల్ కేర్ టేకర్ దాసి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొండానాయక్, రమ్య, నూతన, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయి ..
దేశ రైతులకు ఉంది

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ -అడ్డగూడూర్

రైతాంగాన్ని అభివృద్ధి చేస్తే ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయికి భారతదేశ రైతులు చేరుకుంటారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చౌళ్ల రామారం గ్రామంలో 11.25 లక్షలతో గిడ్డంగుల సంస్థ నూతనంగా నిర్మించిన పదిహేను వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ , గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం అడ్డగూడూర్, మోత్కూర్ మండలాల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సభా వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతులను అన్నదాతలుగా సీఎం కేసీఆర్ చేశారని ,దేశ రైతులను కూడా అన్నదాతలుగా చేస్తారని అన్నారు. భారతదేశ రాజకీయ వ్యవస్థలో ప్రధాని మోడీ కంటే సీఎం కేసీఆర్ సీనియర్ అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న దేశం భారతదేశమని కొనియాడారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి , భారత రాష్ట్ర సమితి ఆవిర్భావం గురించి వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు పక్క రాష్ట్రాల్లో ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని అడుగుతుంటే కేంద్రంలో అమలు చేసేది పోయి రాష్ట్రంపై విషం చిమ్ముతూ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అడ్డుతగులుతుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ను ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టి భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో బీఆర్ఎస్ బలోపేతం చేసి కేంద్రంలో రాజ్యాధికారం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంతకుముందు కంచనపల్లి గ్రామంలో తిరుమలగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మార్కెట్ డైరెక్టర్ ఇమ్మడి సోమ నర్సయ్య నూతనంగా ఏర్పాటు చేసిన ఇమ్మడి ఆర్‌బీఓప్లాంట్‌ను వారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ఫేట్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జెడ్పీ చైర్మెన్ సందీప్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ, శ్రీరాముల జ్యోతి అయోధ్య , మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ , మండల రైతు సమన్వయ కోఆర్డినేటర్ మెగా రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నిమ్మన గోటి జోజి, అడ్డగూడూరు మోత్కూరు మండలాల జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్లు, గ్రామ సర్పంచులు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు ...
సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ట్రాన్స్ పోర్ట్ కార్మికుల రాష్ట్ర సంఘర్ష యాత్రలో రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

నవతెలంగాణ - భువనగిరి

ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రతి మండల,జిల్లా కేంద్రంలో అడ్డ స్థలాలు కేటాయించాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమస్యలపై చేపట్టిన కార్మిక సంఘర్షణ యాత్ర 8వ రోజు ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకున్నది.ఈ సందర్భంగా పట్టణంలో హైదరాబాద్ చౌరస్తా నుండి రైతు బజార్ వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. అనంతరం కార్ల అడ్డా వద్ద జరిగిన సభలో పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులు నిత్యం ప్రమాదాలకు గురౌతున్నారన్నారు. కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని కార్మికులను అదుకోవడం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదాలలో మరణించిన,గాయపడిన ప్రమాద బీమా కంపనీల ద్వారా వచ్చేదని నేడు బీమా పై కేంద్రం సిలింగ్ పెట్టి డ్రైవర్ లపైన కూడా లక్షల రూపాయలు పెనాల్టీని వేసే ,వాహన దారులపైన అధిక పెనాల్టీ లు వేసే ,కార్మికుల కు నష్టం చేసే నూతన మోటారు వాహన చట్టం-2019 ని సవరించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల, పట్టణ కేంద్రంలోనూ ప్రజలకు అందుబాటులో కార్మికులు కోరినచోట ఆటో, కారులకు అడ్డా స్థలాలు ర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య , ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్.రావు, రవాణా రంగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి పాషా, కల్లూరి మల్లేశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, జిల్లా సహాయకార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి మాతయ్య,ట్రాన్స్ పోర్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గ్యార సురేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, స్వామి,నగేష్, బలరాం, సత్తయ్య,కోటయ్య, పొచయ్య,నారాయణ,జావీద్, జావీద్ ,క్రిష్ణ పాల్గొన్నారు.







భూ తగాదాలో మహిళ హత్య



నవతెలంగాణ- చివ్వేంల

భూతగాదాలలో మహిళ హత్య చేసిన ఘటన ఆదివారం మోదిన్ పురం గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ... మోదిన్ పురం గ్రామానికి చెందిన కక్కిరేణి బిక్షమయ్య (లేట్) ,వెంకటమ్మ దంపతులు మండల పరిధిలోని మోదిన్ పురం లో భూములు కొనుగోలు చేసి పాండ్యానాయక్ తండ చెందిన(ప్రస్తుతము మోదినిపురంలో నివాసముంటున్న ధారావత్ శత్రు నాయక్) కు భూమి కౌలుకు ఇచ్చారు. కొన్ని సంవత్సరాల క్రితం కక్కిరేణి వెంకటమ్మ బిక్షమయ్య దంపతులు అదే గ్రామానికి చెందిన అంజిరెడ్డికి భూమి విక్రయించగా అంజిరెడ్డి కక్కిరేణి వెంకటమ్మ బిక్షమయ్య వద్ద కౌలు కు చేస్తున్న శత్రు కుటుంబ సభ్యులకు ఎకరం భూమిని విక్రయించారు. అక్కడి నుంచి రెండు కుటుంబాల మధ్య భూమి వివాదం కొనసాగుతుండగా ఇందులో వెంకటమ్మ బిక్షమయ్య దంపతులు కోర్టును ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ పొంది ఉన్నారు. ఇటీవల బిక్షమయ్య కొత్త ట్రాక్టర్ కొనుగోలు చేయగా మోదిన్ పురం లో ఉన్న తన వ్యవసాయ భూమి వద్ద గల దేవుని వద్ద పూజలు చేసేందుకు భార్య ముగ్గురు కుమారులు కుమార్తెలు కోడలతో అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో అంజిరెడ్డి, శత్రు నాయక్ అతని భార్య జయమ్మ సోదరుడు సతీష్ కుమారుడు మధు మరొకరు, అంజిరెడ్డి, అంజిరెడ్డి భార్య, అత్త అమ్మమ్మలు కలిసి బిక్ష మయ్యతో గొడవ పడ్డారు. ఈ నేపథ్యంలో తమ వెంట తెచ్చుకున్న కారాన్ని వెంకటమ్మ(70), కుమారులకు కండ్లల్లో చల్లి రాళ్లు తీసుకొని తల మీద కొట్టారు. వెంకటమ్మ తీవ్రగాయాలు కావడంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రి తరలించగా మృతి చెందింది. వెంకటమ్మ ముగ్గురు కొడుకులకు కూడా గాయాలయ్యాయి. కోర్టు వివాదంలో ఉన్న భూమికి దౌర్జన్యంగా వెళ్లి అకారణంగా వెంకటమ్మ ను హత్య చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర

నవతెలంగాణ-మిర్యాలగూడ



సమస్యలు పరిష్కరించాలని నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర తెలపట్టుకున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో అవంతిపురం జంగాల కాలనీ అధ్వానంగా ఉందని, కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్లు, డ్రయినేజీలు, వీధిలైట్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని, కాలనీ ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జంగాల కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. దీని సాధన కోసం అనంతపురం నుండి మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం వరకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు. ఈ పాదయాత్రకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, మండల నాయకులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



బాషపాక రవికుమార్‌కు తెలుగు తేజం జాతీయ సేవా పురస్కారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని అభినందిస్తూ అందజేస్తున్న తెలుగు తేజం జాతీయ సేవా పురస్కారం మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన బాషపాక రవికుమార్‌కు ఆదివారం చిట్యాల పట్టణంలో గల శ్రీ రాజరాజేశ్వరి గార్డెన్‌లో పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షతన పూర్వపు తెలంగాణ కవుల చేత అవార్డులను ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నక్కలపల్లి ఎంపీటీసీ కనుకు అంజయ్య, సర్పంచ్ ఈద మాధవి నరసింహ, డెంకల సత్తయ్య పాల్గొని అభినందించారు.

తానా అధ్యక్షులు అంజయ్యను కలిసిన భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



శేరిలింగంపల్లి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్, ఆరెకపూడి గాంధీ నివాసానికి ఆదివారం విచ్చేసిన తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరిని ఎమ్మెల్యే భాస్కర్‌రావు శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటుక బట్టీలు

- ఇష్టానురాజ్యంగా వ్యవహరిస్తున్న నిర్వాహకులు
- నిద్రమత్తులో అధికారులు

నవతెలంగాణ-నల్లగొండ

చట్టాలెన్ని వచ్చినా అక్రమార్కులకు చుట్టాలుగానే మారుతున్నాయి. అక్రమాలను అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో అవినీతిపరుల ఆగడాలు 'మూడుపువ్వులు ఆరు కాయలు' అన్న చందంగా కొనసాగుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రధానంగా నల్లగొండ పట్టణం మామిళ్లగూడ, ఆర్జాలబావి, గంధవారిగూడెం, చండూరు మండలంలో బంగారిగడ్డ, అంగడిపేట, కట్టంగూరు మండల కేంద్రం నుంచి నల్లగొండకు వచ్చే మార్గంలో, దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు, చందంపేట మండలంలో బొగ్గులదోణ, బాపనకుంట, హుజూర్ నగర్‌లో గరిడేపల్లి రోడ్డులో రైస్ మిల్లుల వెనుక భాగంలో, చింతపల్లి, మల్లేపల్లి, సూర్యాపేట, గరిడేపల్లి, చౌటుప్పల్, నారాయణపూర్ ప్రాంతాల్లో వందల ఎకరాల్లో సుమారు 350కిపైగా నిర్వాహకులు బట్టీలను ఏర్పాటు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణాలకు ఇటుకలను వాడు తుండడంతో నిర్వాహకులు అనుమతుల్లేకుండానే యథేచ్ఛగా ఇటుకబట్టీలు నిర్వహిస్తున్నారు. అటవీ కలప, బొగ్గును ఇటుకలు కాల్చేందుకు వినియోగి స్తున్నా సంబంధిత అధికారులు మొద్దునిద్ర వీడడం లేదన్న విమర్శలు బహిరంగంగానే వినవస్తున్నాయి. జిల్లాలోని పలు మండలాల శివారులో ఇటుక బట్టీల నిర్వాహణ ఏండ్ల నుంచి జరుగుతూనే ఉంది. ఈ బట్టీలను ఏర్పాటుచేయాలంటే రెవెన్యూ అధికారులు అనుమతులు తప్పనిసరి. అయితే అనుమతులు లేకుండానే యథేచ్ఛగా ఇసుకబట్టీలను నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. రెవెన్యూ అనుమతుల్లేకుండా అంతర్రాష్ట్ర కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ ఛత్తీష్‌ఘడ్, ఒడిషా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ఏజెంట్ల ద్వారా కార్మికులను పిలిపించుకొని వారి ద్వారా తమ పనులను కొనసాగిస్తున్నారు.

పచ్చని పొలాలలో సైతం...

భూ పరిరక్షణ చట్టం 129/12లో పొందుపరిచిన విధంగా వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఇటుక బట్టీలను నిర్వహించాలి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలను విరుద్ధంగా పంటపొలాల్లో, హైవే రోడ్ల పక్కన ఇటుకబట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని



సంబంధిత అధికారులకు మామూలు చెల్లించి అడ్డదారుల్లో బట్టీలు నిర్వహిస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. పచ్చని పంటపొలాల పక్కన ఇటుకబట్టీలు వేస్తుండడంతో ఇటుకబట్టీల ప్రభావం పంటపొలాలపై పడి పంటలు నష్టపోతున్నామని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

రాజకీయ అండదండలతో నిర్వాహకుల హవా...

ఇటుకబట్టీల వ్యాపారులు రాజకీయ అండదండలతో అనుమతులు లేకుండా విద్యుత్‌చౌర్యం, కలప అక్రమరవాణా చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించు కోకపోవడం మూలంగా వారు ఇష్టానురాజ్యంగా దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మైనింగ్, రవాణాశాఖ నుంచి అనుమతులు నిల్...

సాధారణంగా ఇటుక బట్టీల్లో వాడే మట్టి ఇసుకకు సంబంధిత శాఖల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే చట్టవిరుద్ధంగా ప్రభుత్వానికి ఎటువంటి పన్నులు చెల్లించకుండా మట్టిని, ఇసుకను వాడుతున్నట్టు సమాచారం. ఇటుక బట్టీలో కావలసిన నీటిని అక్రమంగా వాగులు, కుంటలు, కాల్వలు, చెరువులకు మోటార్లు ఏర్పాటు చేసి నీటిని వాడుకుంటున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

కార్మికశాఖ అనుమతులు లేకుండానే..

ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువ మొత్తంలో కూలీలను తీసుకువచ్చి వారి వివరాలను సంబంధిత శాఖకు తెలియజేయకపోవడం...కనీస వేతనాలు చెల్లించకపోవడం, నిర్బంధ కూలీలుగా భావించడం, వారికి కనీస అవసరాలైన వసతి తాగునీరు ఏర్పాటు చేయడం లేదు. పర్యావరణానికి కాలుష్యం జరిగే విధంగా బట్టీలను నిర్వహిస్తున్నారు. పర్యావరణ కాలుష్య నియంత్రణశాఖ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీలు జనావాస ప్రాంతాలకు 1కిలోమీటర్ల దూరంలో, పంట పొలాలకు 100 మీటర్ల దూరంలో, హైవేకు 200 మీటర్ల దూరంలో ఉండాలి. ఇటుకలు కాల్చిన తర్వాత వచ్చే బూడిదను నిర్దేశించిన ప్రాంతాలకు తరలించాలి. కానీ ఇవేమీ చేయకుండా వాతావరణ కాలుష్యం జరిగే విధంగా ఉంచుతున్నారు. దీనికి తోడు అక్రమ కలప బొగ్గును ఇటుక బట్టీల్లో ఇటుకలు కాల్చడానికి వాడుతుండడంతో చెట్ల సంఖ్య తగ్గి కాలుష్యం పెరుగుతుంది.

ఉచిత విద్యుత్తును వాడేస్తున్నారు...

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఉచిత విద్యుత్తు అందిస్తోంది. కొందరు ఇటుక బట్టీల నిర్వాహకులు పంట పొలాల్లో ఉన్న బోరు బావుల నీటిని ఇటుక తయారీకి వినియోగిస్తున్నారు. అక్కడ పనిచేసే కార్మికుల గృహావసరాలకు కూడా వ్యవసాయ విద్యుత్తును వాడేస్తున్నారు. ఈ దుర్వినియోగాన్ని కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటాం
జయచంద్రారెడ్డి (ఆర్డీవో నల్లగొండ)



ఇటుక బట్టీలు ఏర్పాటు చేసే స్థలానికి విధిగా నాలా అనుమతులు తీసుకోవాలి. అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం. చెరువుల నుంచి మైనింగ్ శాఖ అనుమతి లేకుండా మట్టి తరలించకూడదు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయమని తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేస్తాం. తనిఖీల్లో దొరికితే నాలా తీసుకునేలా చర్యలు తీసుకోవడంతోపాటు ఆ భూమికి రైతు బంధు సాయం నిలిపివేస్తాం.

పాదయాత్రను విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్



జాతీయ రహదారి 65 పామనగండ్ల నుండి నల్లగొండ అద్దంకి బైపాస్‌రోడ్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 9న పిట్టంపల్లి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామంలో పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కట్టంగూర్, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాల పరిధిలోని సుమారు 20 గ్రామాల ప్రజలు ఈ రహదారి గుండా జిల్లా కేంద్రానికి వెళుతుంటారని, రహదారి పూర్తిగా అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రహదారిని డబల్ రోడ్డుగా నిర్మాణం చేసి ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుకూరు నర్సింహ్మ, పెంజర్ల కృష్ణ, ఉపసర్పంచ్ జాల ఆంజనేయులు, దేవేందర్, ప్రవీణ్, నర్సింహ్మ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తో దేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్‌ఎస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వీరబ్రహ్మం దేవాలయం వద్ద విశ్వబ్రాహ్మణ సేవ దళ్, కొత్తోజు నరేంద్రచారి ఆధ్వరంలో 80 మంది చిరుమర్తి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నకిరేకల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. రూ. 10 లక్షలతో స్వర్ణ కార సంఘం నూతన బిల్డింగ్ శంకుస్థాపన చేశామన్నారు. రూ. 10 లక్షలతో వీరబ్రహ్మం దేవాలయం స్లాబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘంలో నిరుపేద కుటుంబానికి చెందిన వారికి భూమి కేటాయిస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో సంకోజు నర్సయ్య, నారాయణ, సంకోజు రామకోటి, ఓంకారం, కంచర్ల బ్రహ్మచారి, సంకోజు హరిబాబు, సంకోజు సతీష్, పవన్, తరుణోజు విష్ణు వర్ధనాచారి, తరుణోజు సూర్య కళ, కోతోజు వెంకటమ్మ, కొత్తోజు వినోద్, గోపి, రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సోమ యాదగిరితో పాటు కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ చైతన్యం కలిగి ఉండాలి

- కాలెండర్ అవిష్కరణలో డబ్బికార్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతి ఒక్కరూ రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. ఆదివారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్‌లో పద్మశాలీల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాజకీయం వ్యాపారంగా మారిందని, కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ఎన్నికల్లో గెలుపొందుతున్నారని, ఆ తర్వాత కోట్ల రూపాయలకు అమ్ముడుపోతున్నారని ఆరోపించారు. ఓటు అంగట్లో సరుకుగా మారిందని ప్రశ్నించేవారు లేకపోవడంతో ప్రజావ్యతిరేక విధానాలలో అవలంబిస్తున్నారన్నారు. ప్రజాధనాన్ని దోచుకు తింటున్నారని విమర్శించారు. పేద ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నాయని, ప్రశ్నించే నాయకులను చట్టసభల్లో ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. పద్మశాలీలు ఐక్యంగా ఉండి ప్రజల కోసం పనిచేసే వారిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా పద్మశాలిలు ఎదగాలన్నారు. అనంతరం పలువురిని సన్మానించారు. లక్కీ కూపన్ ద్వారా గెలుపొందిన పదిమందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు నామిని సోమయ్య స్టీరింగ్ కమిటీ సభ్యులు భవాండ్ల పాండు, బీఎస్పీ నాయకులు డాక్టర్ రాజు, కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, మానం శ్రీనివాస్, జిల్లా బిక్షం, అచ్చయ్య, చిలుకూరి బాలు, చేరుపల్లి చంద్రమౌళి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

- ప్రధాన కార్యదర్శి వెంకటేశం

నవతెలంగాణ-నల్లగొండ



ఈనెల 13, 14న హైదరాబాద్‌లో జరిగే యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పీ. వెంకటేశం అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవనంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డీఏలు బకాయి ఉన్నాయి వాటిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లా మన్నెగూడలోని బీఎన్‌ఆర్ సార్థ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నామని, ఈ సభలకు విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా, కేరళ మాజీ ఆరోగ్య మంత్రి కేకే శైలజ, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, ముఖ్య వక్తగా, పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలో రాష్ట్ర విద్య రంగానికి సంబంధించిన తీర్మానాలు చేయనున్నట్టు చెప్పారు. మహాసభలకు ఉపాధ్యాయులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాసచారి, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రా సరళ, జిల్లా కార్యదర్శిలు సీహెచ్ రామలింగయ్య జీ. నరసింహ, ఎం. శ్రీనివాస్‌రెడ్డి, వై. మధుసూదన్‌రెడ్డి, ఆర్. రమాదేవి, ఎన్.వెంకన్న, ఏ.చిన్న వెంకన్న, కే. కృష్ణారెడ్డి, యాదగిరి, ఆడిట్ కన్వీనర్ మురళయ్య, సభ్యులు నరసింహమూర్తి, పీ. సైదులు, చంద్రశేఖర్, మహిళా కన్వీనర్ సిహెచ్ వరలక్ష్మి, క్రీడా కమిటీ కన్వీనర్ బి.సురేందర్ రెడ్డి, కన్వీనర్ భాను ప్రకాష్ మరియు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు

నవతెలంగాణ-నకిరేకల్



గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామం నుండి వివిధ పార్టీల నుండి 100 మంది కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరి గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి స్వాగతం పలికి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాత కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు చెయ్యని సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పీఎసీఎస్ వైస్ చైర్మెన్ అలుగుబెల్లి లక్ష్మి సంజీవ రెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు లకపాక పెద్ద వెంకన్న, మందడి సత్యనారాయణరెడ్డి, ఎరుపుల వెంకన్న, కాంచనపల్లి సత్యం, బీరవోలు గోపిరెడ్డి, ఎస్కే. హుసేన్, కొండ సుధాకర్, పాల్వాయి ప్రభాకర్, లకపాక సత్యనారాయణ, పాల్వాయి బాలనర్సు, ఎరుపుల నాగయ్య, పుల్లయ్య ఉన్నారు.

పలువురిని పరామర్శించిన రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్‌కు చెందిన వెనమల లింగయ్యకు ప్రమాదవశాత్తు కాలు ఫ్యాక్చర్ కావటంతో చికిత్స అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఇటీవల అపేంటీస్ ఆపరేషన్ చేయించుకున్న వేముల రామారావును పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ఎండీ. యూసుఫ్, దేవిక, వంటెపాక విక్రమ్, వరికుప్పల ముత్తయ్య, వంటెపాక సతీష్, శ్రవణ్, దైద సురేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు అండగా కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్, విద్యార్థినులకు ఎల్‌ఈడి టీవీ, ట్రంక్ బాక్స్‌లను వితరణ చేసి అండగా నిలిచింది. మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని బాలికల వసతి గృహంలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో రూ.80వేల విలువగల పుస్తకాలు భద్రపరుచుకొనే 40ఇనుప పెట్టెలను, ఎల్‌ఈడీ టీవీని ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో హాస్టల్‌లో వాటర్ ప్లాంటును, అవసరమైన సామాగ్రిని ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, మాజీ ఎంపీటీసీ బొడిగ నరసింహ, ఉపసర్పంచ్ వెల్లంల గోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు సోమనబోయిన యాదయ్య, చెరుపల్లి రఘుపతి, వార్డెన్ పెరుమాళ్ళ సౌమ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లబోతు సత్తయ్య, మేడి వెంకన్న, బొడిగె స్వామి, చిరుమర్తి అశోక్, మంద లింగయ్య, బింగి శ్రీనివాస్, కల్లూరి లక్ష్మయ్య, సోమనబోయిన లక్ష్మణ్, చిరుమర్తి నర్సింహా, విశ్వనాధుల గణేష్, నర్సింహాచారి, వేణుచారి, దర్శ పర్శరాములు, కల్లూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులు, ఆటల పోటీల్లో పాల్గొనండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున సభ్యులు

నవతెలంగాణ-నల్లగొండ



సంక్రాంతి పండుగ సందర్భంగా సీపీఐ(ఎం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, వాలీబాల్ ఆటల పోటీలు విస్తృతంగా నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున తెలిపారు. పార్టీ నల్లగొండ మండల సమావేశం మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న అధ్యక్షతన ఆదివారం రసూల్పుర గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ప్రతి ఏడాది జరిపిన విధంగానే పెద్ద ఎత్తున సంక్రాంతి ముగ్గుల ఆటల పోటీలు నిర్వహించనున్నట్టు ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. స్థానిక సమస్యలపై గ్రామ గ్రామాన సర్వేలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. మునంపల్లి రోడ్డు నుండి నల్లగొండ వరకు డబల్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. నర్సింగ్ బట్లలో నీటి వసతికి మోటర్లు ఉన్నప్పటికీ విద్యుత్తు సరఫరా లేకపోవడం అన్యాయం అన్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చి మోటర్లు రన్ చేసి చెరువుల నింపాలని కోరారు. చందనపల్లి గ్రామంలో ఉదయ సముద్రం ముంపు బాధితుల పరిహారం వెంటనే ఇవ్వాలని కోరారు. అనపర్తి గ్రామం నుండి శ్రీరాంపురం వరకు రోడ్డు గుంతల మాయమైందని వెంటనే నిధులు కేటాయించాలన్నారు. అన్నా రెడ్డి గూడెంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కంపచెట్లు మొలిసాయని కిటికీ తలుపులు ఉడిపీక పోయారని పట్టించుకునే నాధుడే లేడని వెంటనే వాటిని పంపిణీ చేయాలన్నారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆ క్రమించి ప్రజలకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి, జిల్లా అంజయ్య పోలే సత్యనారాయణ, బొల్లు రవీందరు, భక్తుల వెంకులు, వెలుగుపల్లి కార్యదర్శి సైదులు, కట్ట అంజయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ చెస్ పోటీలో జిల్లాకు నాలుగవ స్థానం

నవతెలంగాణ-నల్లగొండ



స్పెయిన్‌లో జరుగుతున్న అంతర్జాతీయ చెస్ పోటీల్లో నల్లగొండ జిల్లాకు నాలుగవ స్థానం దక్కింది. స్పెయిన్‌లో జరిగిన చెస్ పోటీలలో 28 దేశాలు పాల్గొన్నాయి. తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా నుండి పాల్గొన్న రామడుగు అక్షయ శర్మ నాలుగవ స్థానంలో నిలిచిన అక్షయ్ శర్మకు వెయ్యి స్పెయిన్ యూరోస్‌ల నగదు బహుమానం అందుకున్నాడు. శర్మ స్వగ్రామం నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం సర్వారం గ్రామం. అంతర్జాతీయ స్థాయిలో రాణించిన అక్షయ్ శర్మను రాష్ట్ర విద్యా శాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదివారం శాలువాతో సన్మానించి మెమోరండం అందజేశారు.

ఉప్పల పద్మకు వెంకటసుబ్బు స్మారక పురస్కారం

నవతెలంగాణ-మిర్యాలగూడ



అమ్మమ్మ వెంకటసుబ్బు జ్ఞాపకంగా సెంట్రల్ యూనివర్సిటీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్లుగా పనిచేసి రిటైర్ అయిన అల్లాడి ఉమా శ్రీధర్‌లు వెంకటసుబ్బు పురస్కారాన్ని ప్రతి ఏడాది సాహితీ రంగంలో కృషి చేస్తున్న ఇద్దరు రచయితులకు ఇస్తున్నారు. ఈ ఏడాది నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన ఉప్పల పద్మకు ఈ పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్తల ముందు అందించారు. ఇందుకుగాను రూ.15 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎటువంటి ఆడంబరాలు లేకుండా నిర్వహించారు. సాహితీ రంగంలో సామాజిక చైతన్యాన్ని కాంక్షిస్తూ తనదైన ప్రత్యేకతతో కవిత్వం విమర్శ కథ మొదలైన ప్రక్రియలలో తాను విశేషమైన కృషి చేయడమే కాకుండా తన బాటలోనే తాను ఎక్కడ పని చేస్తే అక్కడి పాఠశాల విద్యార్థులను కూడా పయనింపజేస్తున్న ఉప్పల పద్మ సేవలు విశేషమైనవని ప్రముఖ సాహితీవేత్త, తెలుగు యూనివర్సిటీ విశిష్ట పురస్కార గ్రహీత డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి పేర్కొన్నారు. సమానత్వాన్ని కాంక్షిస్తూ సంస్కరణ దిశగా భావితరాలను తీర్చిదిద్దుతున్న పద్మ సాహితీ సేవలు ప్రత్యేకమైనవని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత స్త్రీవాద రచయిత్రి ఓల్గా తెలిపారు. హైదరాబాదులో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు కే. సునీతారాణి, జూపాక సుభద్ర, శిలాలోలిత, భండారు విజయ, అక్కినేని కుటుంబరావు, నరసింహయ్య, విజయలక్ష్మి, గురునాథం ఉప్పల పద్మను అభినందించారు.

వేతన... యాతన...

8వ తేదీ గడిచినా..ఇంకా ఎదురుచూపులే

నవతెలంగాణ-నకిరేకల్

ఎప్పటిలాగే ఈ నెలలోనూ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందే పరిస్థితి కానరావడం లేదు. వేతన జీవులకు ఒకటవ తేదీన వేతనం పొందడం పగటి కలగా మారింది. దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనుదారుల్లో ఆందోళన నెలకొంది. ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రతి నెలా ఒకటో తారీఖున జీతాలు వస్తాయన్న ధీమా ఉండేది. సమాజంలోనూ వారిపై అందరికీ భరోసా ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి తారుమారైంది. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఒక్కో జిల్లాలో ఒక్కో తారీఖున జీతాలొస్తున్నాయి. అందులోనూ ఒకే జిల్లాలో కొన్ని శాఖల ఉద్యోగులకు తొలుత, మరికొన్ని శాఖల ఉద్యోగులకు తర్వాత సర్కారు సర్దుబాటు చేస్తుంది. ఒకే శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఒకే తేదీన జీతాలు ఖాతాలో జమ కావడం లేదు. జిల్లాకో తేదీన జమవుతున్నాయి. దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. అయితే ఎక్కువ మంది జీతాలు ఒకటో తేదీన వస్తాయనే నమ్మకంతో ప్రతినెలా పదో తేదీలోపు ఈఎంఐలు చెల్లిస్తామంటూ బ్యాంకులతో ఒప్పందం కుదుర్చుకుంటారు. ఇప్పుడు పరిస్థితి తారుమారు కావడంతో సకాలంలో ఈఎంఐలు చెల్లించని కారణంగా బ్యాంకులు వారికి పెనాల్టీలు వేస్తున్నాయి. వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధితులుగా మారుతుండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. 9వ తారీకు కావస్తున్న రాష్ట్రవ్యాప్తంగా ఇంతవరకు కొన్ని జిల్లాల్లోనే జీతాలే జమయ్యాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యోగుల జీతాలు ఇంకా జమ కాలేదు. సాధారణంగా తీసుకున్న రుణాలపై ఈఎంఐలు ప్రతినెలా 5,6 తేదీల్లో చెల్లించాలి. ఆ గడువులోపు బ్యాంకు ఖాతాల్లో డబ్బుల్లేక జరిమానా చెల్లించాల్సి వస్తోందని టీచర్లు వాపోతున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు వస్తున్న 18 విడతలుగా చెల్లించాల్సిన పీఆర్సీ ఏరియర్స్ కొందరికి రెండు విడతలు, మరికొందరికి మూడు విడతలు చెల్లించింది. సీపీఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన మూడు విడతల డీఏ ఏరియర్స్ బకాయిలు ఒక విడత కూడా జమ కాని పరిస్థితి నెలకొంది. ఇక మెడికల్ రీఎంబర్స్‌మెంట్, సరెండర్ లీవ్, సెలవు వేతనాలు, బిల్లుల మంజూరు కోసం ఎదురుచూడక తప్పడం లేదు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ సొమ్ము అవసరాలకు తీసుకుందామనుకుంటే సకాలంలో అందడం లేదని చెబుతున్నారు. రుణాల చెక్కులు బౌన్స్ అవుతున్నందున బ్యాంకు సిబిల్ స్కోర్ కోల్పోతున్నామని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

1వ తేదీన వేతనం పొందడం ఉద్యోగుల హక్కు
టీ. నరసింహా మూర్తి (టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు, నకిరేకల్)



ప్రతినెలా ఒకటో తేదీన నెల వేతనం పొందటం ఉద్యోగుల హక్కు. గత రెండేండ్లుగా పదో తేదీ మధ్య రొటేషన్ పద్ధతిలో రోజూ కొన్ని జిల్లాల చొప్పున వేతనాలు జమ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల కోసమే ప్రభుత్వం అప్పులు చేస్తుందన్నట్టు ప్రతినెలా జరుగుతున్న ప్రచారం ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నది. సకాలంలో వేతనాలు చెల్లించకపోతే ఉద్యోగులకు ఇబ్బందులు తప్పవు. నెలల తరబడి సప్లిమెంటరీ బిల్లులు పెండింగులో పెడుతున్నారు. ఇకనైన ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి.

పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ

హౌసింగ్‌బోర్డ్ కాలనీకి చెందిన కోలా రాంరెడ్డి తల్లి కోలా తులశమ్మ ఆదివారం మృతి చెందారు. ఆమె మృత దేహాన్ని టీపీసీసీ కార్యదర్శి మిర్యాలగూడ ఇంఛార్జి అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కిషన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్స్ బత్తుల లక్ష్మారెడ్డి, చల్లా వెంకన్న, గందం రాజు, అలుగుబెల్లి వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం

నవతెలంగాణ-నల్లగొండ



ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం లాంటిదని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాగం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మెన్ వర్షిత్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 11వ వార్డు అర్జున్‌కాలనీలో నాగం మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సిబ్బంది ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. హాస్పటల్ వైద్య బృందం వివిధ రకాలైన రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీవాసులు ఉచిత వైద్యం ద్వారా రోగులు మెరుగైన వైద్యం చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మందికి పైగా పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కంకణాల నాగిరెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



గోవింద్‌కు పరామర్శ

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల పరిధిలోని కాలపల్లి గ్రామంలో గ్రామశాఖ మాజీ అధ్యక్షులు బీఆర్‌ఎస్ మండలం సీనియర్ నాయకులు, పోర్ల గోవింద్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను ఆదివారం క్రైస్తవ నాయకులు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్ వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశీర్వాదం, విరయ్య, యేసు రత్నం,శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టీబీవీఎస్ మండల ఇన్‌చార్జిగా నాగరాజుగౌడ్

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన కే.నాగరాజుగౌడ్‌ను తెలంగాణ బలహీనవర్గాల సమితి మండల ఇన్‌చార్జిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో నియమాక పత్రం అందించినట్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ హైదరాబాద్‌లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్‌ని మర్యాద పర్వకంగా కలిశారు.

యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



నవతెలంగాణ -చివ్వేంల

యాదవులు అన్ని రంగాల్లోనూ రాణించాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం దురాజ్ పల్లిలోని శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానంలో అఖిల భారత యాదవ మహాసభ , యాదవ ఉద్యోగుల సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్లను కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలన్నారు. యాదవ కులస్తుల సంక్షేమానికి తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. ఐక్యంగా ఉండి యాదవ కులస్తులు తమ హక్కులను సాధించుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. అన్ని రంగాల్లోనూ యాదవుల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్, శ్రీకృష్ణ యాదవ్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ రామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మర్యాద ఉపేందర్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టపల్లి రాము యాదవ్, గౌరవ అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్, రాష్ట్ర కన్వీనర్ బొబ్బులగోపాలకృష్ణయాదవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి వీరబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, బయ్యు మల్లికార్జున్, లింగమంతుల దేవస్థానం చైర్మెన్ కోడి సైదులు, ధర్మకర్తలు జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, జానయ్య యాదవ్, బొల్లం మల్లేష్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘము అధ్యక్షుడు వీరబోయిన లింగయ్య యాదవ్, బీసీ విద్యార్థి సంఘం చివ్వెంల మండలాధ్యక్షుడు పరాల సాయి కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

పెరిక కుల భవన నిర్మాణం కోసం సహాయం చేస్తాం

- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



పెరిక కుల భవన నిర్మాణం కోసం పట్టణంలో కొంత స్థలాన్ని అధికారికంగా ప్రకటించి నిర్మాణం కోసం కూడా సహకరిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో జిల్లా పెరిక కుల సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పెరిక కులస్తులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులు వనపర్తి లక్ష్మీనారాయణ వర్మ మాట్లాడుతూ క్యాలెండర్ కి ప్రకటనలు ఇచ్చి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల రాంబాబు , కుల పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ , అంగిరేకుల నాగార్జున, దొంగరి వెంకటేశ్వర్లు , సుంకరి అజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాలకు భవన నిర్మాణ ప్రదాతలు కండి

- తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జులూరు గౌరీశంకర్

నవతెలంగాణ-కోదాడరూరల్



కృష్ణపట్టి ప్రాంతంలో వెలసిన సిమెంట్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు విద్యాలయాలకు భవన నిర్మాణ ప్రదాతలు కండి అని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జులూరు గౌరీశంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మేళ్ల చెరువు కాశీనాథం నాగరత్నమ్మ కళ్యాణ మండపంలో జరిగిన కొండపల్లి రామనుజరావు సంస్మరణ సభలో "మరుపురాని మాస్టర్.. మా సారు" పేరిట వెలువరించిన స్మృతి సంచికను జులూరు గౌరీశంకర్, విశ్రాంత అధ్యాపకులు మంత్రిప్రగడ భరతరావు, శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, డాక్టర్ జాస్తి సుబ్బారావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జులూరు గౌరీశంకర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల భవన నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. భవన నిర్మాణాలు చేపట్టేందుకు సిమెంటు పరిశ్రమలు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారి పేర్లు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు. తమ ఫ్యాక్టరీల ఉత్పత్తులకు భూమిక అయిన ఈ ప్రాంతం మీద వారికున్న ప్రేమను చాటు కోవాలన్నారు. ఆసియా ఖండంలోనే అత్యధిక సిమెంటు ఫ్యాక్టరీలు వెలయటానికి సున్నపు రాయిని అందించిన నేలగా కృష్ణపట్టే ప్రాంతం నిలుస్తుందని, ఈ ప్రాంత పిల్లలు చదువుకుంటున్న గురుకుల విద్యాలయాలకు సిమెంటు ఫ్యాక్టరీలు శాశ్వత భవనాలు నిర్మించి ఈ నేల రుణం తీర్చుకోవాలని ఆయన కోరారు. సీఎస్ఆర్ నిధులతో ఈ ప్రాంతంలోని గురుకుల భవన నిర్మాణాలను చేపట్టేందుకు ముందుకు వస్తే అది రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలు దాతలుగా ముందుకు వస్తే కొండపల్లి రాఘవమ్మ రంగారావుల మాదిరిగా ఈ ప్రాంత ప్రజల మనోఫలకాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు, పట్టణ వాసులు, నాయకులు పాల్గొన్నారు.



డబుల్ రోడ్డును వెంటనే వేయాలి

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

ముషంపల్లి నుండి నల్లగొండ వరకు డబల్ రోడ్డు, ముషంపల్లి నుండి రాజుపేట వరకు బీటీ రోడ్డును వెంటనే వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ మండలంలోని ముషంపల్లి గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్రిపురారం మాడుగులపల్లి నిడమనూరు కనగల్ మండలాలకు చెందిన అనేక గ్రామాల ప్రజలు ముశంపల్లి మీదుగా నల్లగొండకు ప్రతిరోజు వేలాది మంది ప్రజలు నల్గొండకు వెళుతూ ఉంటారు కానీ రెండువేల రెండు సంవత్సరంలో వేసినటువంటి డాంబర్ రోడ్డు గుంటలు గుంటలుగా మారి ఇప్పటికే అనేకమంది అనేకసార్లు ప్రమాదాలకు గురై చనిపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వ మాత్రం గత 20 ఏళ్లుగా కనీసం గుంటలు కూడా పుడ్చని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రయాణీకుల సౌకర్యార్థం రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ జిల్లా అంజయ్య, దొండ కృష్ణారెడ్డి, గ్రామ నాయకులు ఎర్ర మాధ ధర్మారెడ్డి, కాన్సానినర్సిరెడ్డి, బకతట్లవెంకన్న, విజయ్‌రెడ్డి, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



జెట్టి శారదకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు

నవతెలంగాణ -తుంగతుర్తి

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు యాదవ్ సారథ్యంలో జిల్లాలోని ఉత్తమ మహిళా టీచర్లను మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో ఘనంగా సన్మానించారు.ఈ మేరకు జిల్లా ఉత్తమ మహిళ అధ్యాపకురాలుగా జెట్టి శారద(తుంగతుర్తి మైనార్టీ బాలుర గురుకుల కళాశాల)ను విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి శాలువా మెమోంటుతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత శారద మాట్లాడుతూ జిల్లా ఉత్తమ టీచర్ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్,ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ జానయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, అరవపల్లి జెడ్పీటీసీ వీరప్రసాద్ యాదవ్, మహిళా టీచర్లు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ -అర్వపల్లి

జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సైదుల మహేశ్ తండ్రి సోమ నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మహేశ్ స్నేహితులు కుటుంబానికి రూ .33100 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 2007-2008 విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆనాటి మధురస్మృతులను అందరు గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. 1980-81 సంవత్సరంలో 10 వ తరగతి విద్యార్థులు 42 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఉన్నత పదవుల్లో, ఉద్యోగాల్లో, ఇతర దేశాల్లో సైతం ఉన్న 150 మంది మిత్రులు కలిసి తమ గత స్మృతులను గుర్తు చేసుకొని ఉల్లాసంగా గడిపారు. వీరిలో ఉన్నత స్థాయిలో ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ సెక్రటరీ రాజశేఖర్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎక్సైజ్ సూపరింటెంట్ కిరణ్ నాయక్, ఎలక్షన్ కమిషన్ ఆఫీసర్ పద్మ కుమారి, డీఎస్పీ వెంకటరమ నరసింహారావు ఇంకా అనేకమంది ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో కనకాల నారాయణ, నల్లపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రామారావు వర్ధంతి సభ

నవతెలంగాణ-మునగాల



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కా మ్రేడ్ బహుదొడ్డి రామారావు19 వ వర్ధంతి సభ ఆదివారం కొక్కిరేణి గ్రా మంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. రామారావు కొక్కిరేణి సర్పంచ్‌గా పీఏసీఎస్ చైర్మెన్‌గా లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మెన్‌గా సుదీర్ఘకాలం సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. అంతకు ముందు పలువురు నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నా యకులు పోటు పుల్లయ్య జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు, మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన్న సైదులు, ములకలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి, రైతు సంఘం గ్రామ కార్యదర్శి రావుల పెంట వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ములకల పల్లి సైదులు, ఉప సర్పంచ్ రావులపెంట బ్రహ్మం, ఇంటూరి హుస్సేన్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ చినరాములు, అక్తర్ పాషా పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల రాతలు మారడం లేదు



నవతెలంగాణ-గరిడేపల్లి

ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల రాతలు మారడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం ఎస్. మట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని నిత్యావసర ధరలు పెరిగాయాని, సామాన్యుడి బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. పెద్ద నోట్లను రద్దుచేసి ప్రతి పేదవాడికి 17 లక్షలు ఇస్తానన్న నరేంద్ర మోడీ 17 పైసలు కూడా వేయలేదని అన్నారు. ఆకలి అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక హక్కులను పట్టించకపోవడం మూలాన సామాన్యుల జీవన పరిణామాలు బాగా దెబ్బతింటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్‌కే. యాకూబ్ మాజీ సర్పంచ్ రామస్వామి, సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, మాజీ ఎంపీటీసీ యానాల సుశీల, యానాల సోమయ్య, బోయిళ్ల అర్జున్, దోసపాటి బిక్షం, మహబూబ్ అలీ, నందిపాటి మట్టయ్య, ప్రేమగాని వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఒట్టికూటి అంజయ్య, సైదిరెడ్డి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా శిగ జానయ్యగౌడ్

నవతెలంగాణ- చివ్వెంల

గౌడ జన హక్కుల పోరాట సమితి సంఘం చివ్వెంల మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన శిగ జానయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని కటామయ్య గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు చిత్తలూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌడ సంఘం సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గీత కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం పెన్షన్లు ఇచ్చి ఆదుకోవడం హర్షణీయమన్నారు. అనంతరం జానయ్య గౌడ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్ట విజయకుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణ గౌడ్ ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి,గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిగ సైదులు గౌడ్,శిగ.నర్సయ్య గౌడ్, శిగ పిచ్చయ్య గౌడ్,శిగ వీరయ్య గౌడ్,శిగ వెంకన్న గౌడ్,శిగ యాదగిరి,శిగ సోమయ్య,శిగ లక్ష్మయ్య,భూపతి భిక్షం,రాములు, శిగ జనయ్య,శిగ గోవర్దన్ గౌడ్,భూపతి సైదులు,కనక రాజు, నాగరాజు,సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గౌడలను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ- మోతే



గౌడ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని గౌడకులస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు చిత్తలూరు నారాయణ, నియోజకవర్గ అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలో రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో గౌడ జనాకుల పోరాట సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోతే మండల అధ్యక్షులు మామిడి సీతారాములు ఆత్మకూరు ఎస్ అధ్యక్షులు జలగం మల్లేష్ నడిగూడెం మండల అధ్యక్షులు ఇటుకల చిరంజీవి చిత్తలూరు విజయకుమార్, ఛోగాని శ్రీనివాస్ గౌడ్ ,మద్ది ఉప్పల్ గౌడ్, భోగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లక్కీ ఫ్యాషన్స్ బట్టల షాపు ప్రారంభం

నవతెలంగాణ- తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలోని తొర్రూర్ రోడ్డు శ్రీ రాఘవేంద్ర కాలేజీ దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ ప్యాషన్స్ బట్టల షాప్‌ను ఆదివారం తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్‌తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ ప్రారంభించారు. వీరికి షాప్ యజమాని ఎర్ర శ్యాంసుందర్ రెడ్డి, బొడ్డు రమేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండే విధంగా సరసమైన ధరల్లో ఉండే విధంగా షాపును ప్రారంభించడం తిరుమలగిరి మండల ప్రజలకు చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

హాత్‌సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట



ఏఐసీసీ పిలుపు మేరకు జిల్లాలో ఈనెల 26వ తేది నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన హాత్ సే హాత్ జోడో అభియాన్ మండల,బ్లాక్ అధ్యక్షుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి బిజెపి చేస్తున్న విధానాలను ఎండగట్టడానికి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు రాహుల్ గాంధీ జోడో యాత్రలో ఇచ్చిన సందేశాన్ని జనవరి 26 నుంచి ప్రతి ఇంటికి, ప్రతి గడపకు తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గుడిపాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు రాజయ్య, అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, కోతి గోపాల్ రెడ్డి, తూముల సురేష్ రావు,ముక్కల అవిలమల్లు యాదవ్,ధారవత్ వీరన్న నాయక్, నాగం సుధాకర్ రెడ్డి, దొంగరి గోవర్దన్,ఎల్సోజు సరేష్,తొడుసు లింగన్న,తంగెళ్ల కరుణాకర్ రెడ్డి రెడ్డి,అరుణ్ కుమార్ దేశముఖ్, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలతో వెలుగులోకి మహిళల ప్రతిభ

- ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

ముగ్గుల పోటీలతో మహిళల్లో ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 8వ వార్డులో అంజనీపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు కంచుకొమ్ముల శంకర్ నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు ఆమె బహుమతులు అందజేసి మాట్లాడారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ఎమ్మెల్యే మల్లన్న కానుకగా చీరలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలందరికీ ఎమ్మెల్యే మల్లన్న చీర కానుకలను అందజేశారు. మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ రహీం, బీఆర్‌ఎస్ నాయకులు వెంకటనారాయణ, ప్రసాద్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు 15 ఎకరాల గడ్డివాం దగ్ధం

నవతెలంగాణ-చిలుకూరు



15 ఎకరాల గడ్డివాం దగ్ధమైన సంఘటన ఆదివారం మండలంలోని బేతవోలు గ్రామంలో జరిగింది. బాధితుడు నారసాని లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం..మధ్యాహ్నం రెండు, మూడు గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడడంతో ఇద్దరు ముగ్గురు వ్యక్తులు వచ్చి తనకు తెలియజేయడంతో వెళ్లేలోగా గడ్డివాం మొత్తం మంటలతో కాలిపోతుంది. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఆపలేకపోయాం. కొంతమంది ఫైర్ స్టేషన్‌కి ఫోన్ చేసి తెలపడంతో ఫైర్ ఇంజన్ వచ్చేలోపే 90 శాతం కాలిపోయినదని బాధితుడు రోదనాతో తెలిపాడు. తన పశువులకు రేపటి నుండి ఎలా బతికిచ్చుకోవాలో తెలియడం లేదన్నాడు. ప్రభుత్వం పరంగా తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు. గడ్డివాం ఎలా కాలినదో తమకు అర్థం కావడం లేదని రోదిస్తూ తెలిపారు. దాదాపుగా లక్ష వరకు నష్టం జరిగి ఉండవచ్చు అని ప్రజలు తెలియజేస్తున్నారు.

దొండపాడు గ్రామ రెవిన్యూ సహాయకుడు మృతి

నవతెలంగాణ-చింతలపాలెం

అనారోగ్యంతో దొండపాడు గ్రామ రెవిన్యూ సహాయకులు నన్నెపంగు తిరపయ్య మృతి చెందారు. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని దొండపాడు గ్రామ రెవెన్యూ సహాయకులు ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో అనారోగ్యంతో మరణించారన్నారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.



సంఘ భవన నిర్మాణానికి కృషి అభినందనీయం

నవతెలంగాణ- తిరుమలగిరి

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి పెన్షనర్లు అందరూ రూ.10 లక్షలు ప్రకటించడం అభినందనీయమని రాష్ట్ర నాయకులు రావెళ్ళ సీతారామయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆ శాఖ ఆధ్వర్యంలో గొట్టిపర్తి సుదర్శన్ రావు అధ్యక్షతన జాతీయ పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి పెన్షనర్లను ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ పెన్షనర్ల న్యాయమైన కోరికలను తీర్చాలని, ఉద్యోగులు పెన్షనర్లకు కొత్త పిఆర్సి కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎన్ సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు కే.రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎం.పద్మా రెడ్డి, తుంగతుర్తి కార్యదర్శి పీ.పుల్లయ్య, తిరుమలగిరి కార్యదర్శి బి.నర్సయ్య, కోశాధికారి పి.సత్యనారాయణ, జీ.వెంకటేశ్వరరావు, మద్దూరి రాములు, వి.అనసూయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్ ఆదివారం పాల్గొన్నారు. ముగ్గులు వేయడంలో ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాపుగల్లు పీఏసీఎస్ చైర్మెన్ నంబూరు సూర్యం, వార్డు కౌన్సిలర్ కోట మధు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మధు, పట్టణ మహిళా అధ్యక్షురాలు రోజా రమణి తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికుల సంక్షేమానికి కృషి

నవతెలంగాణ-కోదాడరూరల్

గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. ఆదివారం అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో కల్లు గీత కార్మికులకు మంజూరైన నూతన లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో గీత కార్మికుల లైసెన్స్ కోసం ఎన్నో వ్యాయా ప్రయాసలు పడేవారని, నేడు అలాంటి ఇబ్బందులు లేకుండా కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ ప్రోత్సాహంతో జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో తాను అర్హులైన గీత కార్మికులందరికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి లైసెన్స్‌లు మంజూరు చేస్తున్నానన్నారు. అనంతరం గీత కార్మికులకు లైసెన్స్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ ప్రసాద్‌ను గ్రామస్తులు గజమాలతో, శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఉయ్యాల వీరయ్యగౌడ్, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు గుండు వెల్లాద్రి గౌడ్, సంఘం గ్రామ సర్పంచ్ కాసాని రామయ్య, ఉప సర్పంచ్ కాసాని వెంకటేశ్వర్లు ,గ్రామ ఉపసర్పంచ్ ఎలుగూరి సైదమ్మ ,అలవాల వీరయ్య, యూత్ అధ్యక్షులు ఉయ్యాల నవీన్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- చివ్వేంల

ఆదివారం మండలపరిధిలోని ఐలాపురం గ్రామంలో పోలెబోయిన శ్రీను ,కళమ్మల కుమార్తె రేణుశ్రీ,వరుణ్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడపట్ల సునీత,శ్రీను, గ్రామ పెద్దలు కిషన్, వెంకటేష్, కృష్ణా, రాంబాబు, మేఘ్య తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచ్ అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ప్రజల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోపాల దాసు బిక్షం జ్ఞాపకార్థంగా దాత కుమారుడు రమేష్ సుమలత సహాయంతో ఏర్పాటు చేసిన బెంచిని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
సోమవారం 09 జనవరి 2023

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గుండాల
మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన బద్దుల బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను స్థానిక ఎంపీటీసీ కొర్న నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పొన్నగాని అంజయ్య,కొర్న దావీదు,బోనాసి నాగన్న,పురుగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ -ఆలేరుటౌన్
పట్టణకేంద్రంలోని 11,12 వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పరిశీలించారు. నాణ్యత , ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, పాశికంటి. కృష్ణ, మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.





క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ- బీబీనగర్
మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆదివారం ఎంపీపీ యెర్కకల సుధాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో, చదువులోను రాణించాలన్నారు, క్రీడలు ఆడడం వలన మంచి శరీర దారుఢ్యం, మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వారికి సుదర్శన్, ఎంపీటీసీ గండు వసంత బసవయ్య యాదవ్, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పరిరక్షించుకుందాం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అర్ఎల్.మూర్తి



నవతెలంగాణ - భువనగిరి
ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పరిరక్షించు కుందామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశి విశ్వవిద్యాలయాలకు దేశంలోకి రెడ్ కార్పెరేట్ పరుస్తూ యూజీసీ మార్గదర్శకాలు ఇవ్వడాన్ని తప్పుపట్టారు. దీనిద్వారా విద్యను విదేశీ విశ్వవిద్యాలయాల పేరుతో వ్యాపారం చేసుకోవడానికి అనుమతి ఇవ్వడమే అని అన్నారు. దేశంలో ప్రపంచం గర్వించే ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు ఉన్నా వాటిని అభివృద్ధి చేయకుండా ఎవరి ప్రయోజనాల కోసం విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విదేశీ విశ్వ విద్యాలయాలు 200 వరకు దేశంలో వివిధ యూనివర్సిటీల బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామని యూజీసీ చెబుతుందన్నారు. ఇది అమలు అయితే దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలు ధ్వంసమయ్యే పరిస్థితి దాపురిస్తుందనిన్నారు. నూతన జాతీయ విద్యా విధానం ముసుగులో భాగంగానే ఇలాంటి విధానాలు ప్రభుత్వం వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. దేశభక్తి గురించి గొప్పగా చెప్పే మోడీ ప్రభుత్వం విదేశీ సంస్థలకు విద్యారంగాన్ని అమ్మడం ఏ దేశభక్తి అని ప్రశ్నించారు. దేశంలోకి తీసుకువస్తున్న విదేశీ యూనివర్సిటీలకు వ్యతిరేకంగా అందరూ పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు కల్లూరి మల్లేషం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు,జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, వేముల నాగరాజు పాల్గొన్నారు.



జాతీయ అవార్డు గ్రహీతకు సత్కారం

నవతెలంగాణ -ఆలేరుటౌన్
మండల కేంద్రంలో ఆదివారం ఇటీవల అత్యుత్తమ జాతీయ అవార్డు పొందిన, పట్టణానికి చెందిన దూడల వెంకటేష్‌ని ఫ్రెండ్స్ సొసైటీ, ఆలేరు (1987 ఎస్ఎస్‌సి బ్యాచ్) సభ్యులు శాలువా, పూలమాలలతో, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ... దూడల వెంకటేష్ కు జాతీయ అవార్డు రావడం ఆలేరుకు గర్వకారణమని, ఈ అవార్డు ఆయన కృషికి నిదర్శమన్నారు. ఈ అవార్డు రావడం పట్ల మిత్రులుగా మెమెంతో గర్వపడుతున్నామని, ఇలాంటి అవార్డులు ఇంకా ఇంక సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎండి.జైనోద్దీన్, జూకంటి శ్రీధర్, అమర ఉపేందర్, పత్తి రాములు, ఎలుగల రాము, ఎండి.గౌస్, అబ్దుల్ ఘని, పాకాల జానకిరామ్, పొన్నం బాలయ్య, మహ్మద్ ఖాజా పాల్గొన్నారు.

విజేతను అభినందించిన డీసీపీ

నవతెలంగాణ - భువనగిరి



ఈనెల 5న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 12వ స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో భువనగిరి సిఎఆర్ హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ అథ్లెటిక్స్ విభాగంలో 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్లు లో మూడు బంగారు పతకాలు సాధించారు. ఆదివారం ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ కె.నారాయణరెడ్డి అనిల్ కుమార్‌ను పోలీస్ డిపార్ట్‌మెంట్ తరఫున అభినందించారు. త్వరలో జరిగే జాతీయ స్థాయిలో పోటీలలో బంగారు పతకం సాధించి పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు .



ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర ఎనలేనిది

- నవ తెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- రాజాపేట
ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర ఎనలేనిదని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలోని తను నివాసంలో నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర ఎన లేనిదని తెలియజేశారు. అనంతరం రాజపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, కమిటీ జానకి రాములు, దామోదర్ రెడ్డి నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి యాకయ్య, నవ తెలంగాణ రిపోర్టర్ చీర మహిపాల్, నరుండ్ల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కారుకు వ్యతిరేకంగా...

త్రిబుల్ ఇంజన్ పోరాటం

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య



నవతెలంగాణ- రామన్నపేట
డబుల్ ఇంజన్ ప్రభుత్వానికి త్రిబుల్ ఇంజన్ అయిన కార్మికులు, కూలీలు, రైతులు తగిన బుద్ధి చెబుతారని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబించే రైతు, కార్మిక, కూలీ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద సీఐటీయూ, వ్యకాస, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర సదస్సుకు రామన్నపేట ప్రజాసంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చాక కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ ఆదాని, అంబానీ వంటి బడా కార్పొరెట్లకు కొమ్ముకాస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ రాష్ట్ర స్థాయిలో సదస్సు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి బోయిని ఆనంద్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, వ్యకాస మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్, వైస్ యంపిపి నాగటి ఉపేందర్ నాయకులు ఆవనగంటి నగేష్,పిట్టల శ్రీనివాస్, గుండాల భిక్షం, కొమ్ము అంజయ్య, మేడి ముకుందం, శానగొండ వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం



నవతెలంగాణ- ఆలేరుటౌన్
క్రీడలతో క్రీడాకారులకు మానసికోల్లాసం కలుగుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.టోర్నమెంట్లో గెలిచిన మొదటి, ద్వితీయ టీములకు బహుమతి ప్రదానం చేయనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం ఏ ఎజాస్, మండల అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు, సింగిల్ విండో డైరెక్టర్ కట్టగుముల సాగర్ రెడ్డి, ఎక్స్ ఎంపిటిసి ఎండి జయినుద్దీన్, జిల్లా కార్యదర్శి వల్లేపు ఉప్పలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి సాగర్, బహదూర్ పేట మాజీ సర్పంచ్ కూల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

41వ రోజుకు భూ నిర్వాసితుల దీక్షలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులు బస్వాపురం రిజర్వాయర్‌లో కోల్పోతున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 41వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆ గ్రామ ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, సర్పంచ్ పిన్నం లతా రాజు మాట్లాడుతూ గ్రామస్తులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల అనురాధ నందు, భూనిర్వాసితులు నకిరే కంటి నరసింహ, నకిరేకంటి హరిబాబు, నకిరేకంటి బాలయ్య, ఆర్టీసీ డ్రైవర్, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

వార్డు కమిటీలను బలపరచాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్
వార్డు కమిటీల బలోపేతానికి కార్యకర్తలు పనిచేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పిలుపునిచ్చారు. కేజీ అండ్ గార్డెన్ ఆవరణలో ఆదివారం ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని12 వార్డులలో ప్రతి నెలా వార్డ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని, పలు సంక్షేమ పథకలు అర్హులకు చేరే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతకింది మురళి, ఆడెపు బాలస్వామి, మాదాని పిలిఫ్, వంతం కృష్ణ, కుండే సంపత్, డాక్టర్ మురహరి,ఆర్. నరసింహులు,కందుల శ్రీకాంత్, బాలరాజు, సీస మహేశ్వరి, కౌన్సిలర్లు, వార్డుఅధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ చేపట్టిన యాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గుండాల



రాహుల్ గాంధీ జోడో యాత్ర లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ మే హాత్ జోడో యాత్రని విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యుడు అండెం సంజీవ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనవరి 26 నుండి టీపీసీసీ చేపట్టిన యాత్ర అంశాలను చర్చించేందుకు ఈ నెల 10 వ తేదీన మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు ఉదయం 10:30 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా జనార్దన్‌రెడ్డి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్



మండలంలోని జైకేసారం గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా సవిరెడ్డి జనార్ధన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడితో పాటు పలు విభాగాల కమిటీలు ఎన్నుకున్నారు.రైతు విభాగం అధ్యక్షులు గా పందుల చంద్రయ్య,ఉపాధ్యక్షులుగా ఎడ్ల దుర్గయ్య, కోశాధికారిగా గంగాదేవి రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బొంతల రమేష్, మైనార్టీ అధ్యక్షులుగా ఎస్. కె.ఖాదర్, యువజన విభాగం గౌరవ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కోర్పురి రవి,తాటి సత్తయ్య, లింగస్వామి ,బండమిది లచ్చయ్య పాల్గొన్నారు.

విద్యను, వైద్యాన్ని జాతీయం చేయాలి

నవతెలంగాణ -రాజాపేట
విద్య, వైద్యాన్ని జాతీయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. విద్య ప్రయివేటీకరణను నిరసిస్తూ బీసీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 2 నుండి జనవరి 8 వరకు 36 రోజులపాటు కొనసాగిన పోరు యాత్ర ముగింపు సభను ఆదివారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా పోరుయాత్ర సభను ఉద్దేశించి రాజాపేట మండలానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యను వైద్యాన్ని జాతీయం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని నియంత్రించి ఫీజుల పేరుతో పేదలను దోచుకుంటు వందల కోట్లు అక్రమంగా సంపాదిస్తున్న వారిపై దేశద్రోహం కేసులు పెట్టాలన్నారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీ ఎస్సీ ఎస్టీ గురుకులాలకు సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ ముగింపు సభకు రాష్ట్ర నలు మూలలనుండి విద్యార్థి ,యువజన సంఘాల ప్రతినిధులు, పెద్ద ఎత్తున తరలివచ్చారు



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -భువనగిరి రూరల్
పీఏసీఎస్ చందుపట్ల సంఘంపరిధిలోని బండసోమారం గ్రామ రైతు సభ్యురాలు నల్లమాసు బాలమ్మ (62) అనారోగ్యంతో మృతిచెందింది. కుటుంబ వారసులకు, సంఘం సభ్యుల డెవిడెండ్ నిధి నుండి రూ.30వేలను ఆదివారం అధ్యక్షులు మందడి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎలిమినేటి.మల్లా రెడ్డి , డైరెక్టర్లు భూర్గూ సౌజన్య లక్ష్మారెడ్డి, పెద్దింటి మల్లా రెడ్డి , నల్ల లక్ష్మీ , ,సంఘ సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ్మా , నల్లమాసు రాములు, గుర్రం నాగరాజు, ముస్కు నవీన్ కుమార్ రెడ్డి, సంఘము సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మోత్కూర్
మోత్కూర్ మండల పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏలూరు మత్స్యగిరి పురోహితులతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్మిక సంఘం నాయకులు పాశికంటి లక్ష్మినర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం కన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గంగుల రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి పోచం సోమయ్య, మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు వంగరి రాములు, కార్యదర్శి చింతకింద చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు గుండు ప్రసాద్, అనబతుల వెంకన్న, నల్ల యాదగిరి, కనక సేన, పోచం భిక్షపతి, గంగేశ్వర్, గోవర్ధన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కల్తీ పాలు అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



కల్తీ పాలు అమ్ముతున్న వ్యక్తులను అరెస్టు చేసి , కేసు నమోదు చేసిన సంఘటన మండల పరిధిలోని బి ఎన్ తిమ్మాపురం లో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. భువనగిరి మండలం బి.యన్. తిమ్మాపురం గ్రామంకి చెందిన ఎరుకల భాస్కర్, ఎరుకల బాలనర్సయ్య, నకిరేకంటి రాజు అనే వ్యక్తులు హైడ్రోజన్ పెరాక్సైడ్, పాలు తెలుపు రంగు రావడం కోసం పౌడర్ ని కలిపి, కల్తీ పాలు అమ్ముతున్న వ్యక్తులను నమ్మదైన సమాచారం నిమిత్తం భువనగిరి యస్.ఓ.టి. పోలీసులు , భువనగిరి రూరల్ పోలీసులు కలిసి పట్టుకొని అట్టి వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసి, నిందితుల నుండి 120 లీటర్ల పాలు, డాల్బర్ ఫ్రెష్ మిల్క్ పౌడర్, హైడ్రోజన్ పెరాక్సైడ్, హైడ్రో క్లోరిక్ యాసిడ్, మిక్సింగ్ రాడ్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బోగవారి ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -రాజాపేట
మండలంలోని బేగంపేట గ్రామంలోని కుసుమ హరనాథ ఆలయం ఆవరణలో 'బోగ' వారి కుటుంబ సభ్యులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు .ఈ సందర్భంగా బోగ వంశానికి చెందిన వారందరూ ఉదయం నుండి రాత్రి వరకు కలిసి గడిపారు. ఈ కార్యక్రమంలో. భోగ బుషి ,రాములు, రవి, హరినాథ్, జనార్ధన్, జ్ఞానేందర్, కృష్ణమూర్తి ,మాధవులు, విష్ణు, సూర్య నారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధి ఫామ్ హౌస్ కే పరిమితం

-మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్

నవతెలంగాణ -రామన్నపేట
తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి ఫామ్ హౌస్ కి పరిమితంగా అయ్యిందని మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్ విమర్శించారు. ఆదివారం మండలంలోని శోభనాద్రి పురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకలు దేశంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రతి వీధికీ చేరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గర్దాస్ సురేష్, నకిరేకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, అసెంబ్లీ కో కన్వీనర్ మాదురి ప్రభాకర్, నియోజకవర్గ నాయకులు చేపూరి రవీందర్, యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పల్లపు దుర్గయ్య, బిజెపి మండల కార్యదర్శి రాపోలు నరేష్, చిట్యాల పట్టన అధ్యక్షులు కూరేళ్ల శ్రీను, బిజెవైయం రామన్నపేట మండల అధ్యక్షుడు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు చలో ఇందిరా పార్క్

నవతెలంగాణ- భువనగిరి రూరల్
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నందున నిరసనగా నేడు ఇంద్ర పార్క్ హైదరాబాద్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు సర్పంచుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి కృష్టారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల కార్యకర్తలు, నాయకులు , సర్పంచులు పాల్గొనాలని కోరారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిసిన చైర్‌పర్సన్

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి
విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మెన్ భాత్క లింగ స్వామి మున్సిపల్ కౌన్సిలర్లు ఆదివారం హైదరాబాద్ తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపాలిటీ పట్టణ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ నిధులు5 కోట్లా95 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు, వార్డుకు 50 లక్షలతో 13 వార్డులలో 6 కోట్ల 50 లక్షలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు, గాంధీ విగ్రహం నుండి చెరువు కట్ట వరకు 2 కోట్ల 20 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్‌డీఎఫ్ నిధులు 50 లక్షలు తో పనులు చేపట్టేందుకు త్వరలో టెండర్లు పిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాకవెంకటేశం మున్సిపల్ కౌన్సిలర్లు కర్నాటి రవీందర్ , గుండు మధు , సామల మల్లారెడ్డి , దేవరాయ కుమార్ , పెద్దల చక్రపాణి , కుడికాల అఖిలాబలరాం తదితరులు పాల్గొన్నారు.



పేదలకు దాతల చేయూత అభినందనీయం

నవతెలంగాణ- మోత్కూరు
పేదలకు దాతలు చేయూతనిచ్చి ఆదుకోవడం అభినందనీయమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీ, అంగడి బజార్ కు చెందిన కొణతం లక్ష్మమ్మ, ఏలె ఉప్పలయ్య, కొండ రాంమ్మూర్తి కుటుంబాలకు కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు 50 కిలోల చొప్పున అందజేసిన క్వింటన్నర బియ్యాన్ని ఆదివారం ఆయన ఆ కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, నాయకులు మెంట సురేష్, ఉయ్యాల అంజయ్య, రామచంద్రం,శ్రీనివాస్ రెడ్డి, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి



నవతెలంగాణ-కట్టంగూరు

శుభకార్యానికి వెళ్లి వస్తూ ప్రమాదవశాత్తు జాతీయ రహదారిపై కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ముగ్గురు మృతిచెందగా, ఆరుగురికి గాయాలైన సంఘటన ఆదివారం తెల్లవారుజామున మండలంలోని 65వ జాతీయ రహదారిపై ఎరసానిగూడెం స్టేజి వద్ద వద్ద జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి నకిరేకల్ పట్టణ సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం పట్టణం ఖిల్లా బజారుకు చెందిన మహమ్మద్ సోహెల్ తన చెల్లెలను హైదరాబాదులోని మొయినాబాద్‌కు చెందిన బంధువుకు ఇచ్చి ఈనెల 5న ఖమ్మంలో వివాహం జరిపించారు. శనివారం హైదరాబాదులో ఒలిమా ఫంక్షన్ ఉండడంతో సోహెల్ తన బంధువులైన ఎనిమిది మందిని తీసుకొని శనివారం సాయంత్రం మొయినాబాద్‌కు ఏపీ 28 డీసీ 0002 ఇన్నోవా కారులో వెళ్లారు. ఫంక్షన్ ముగియగానే ఆదివారం తెల్లవారుజామున సుమారు ఒంటిగంట ప్రాంతంలో సోహెల్ తన బంధువులను తీసుకొని హైదరాబాద్ నుండి ఖమ్మం వైపు వస్తుండగా మార్గమధ్యంలో మండలంలోని ఎరసానిగూడెం స్టేజి వద్ద రాగానే డ్రైవర్ అతివేగం, అజాగ్రత్త కారణంగా ప్రమాదవశాత్తు డివైడర్ను ఢీకొట్టాడు. దీంతో కారు అదుపుతప్పి హైవే పక్కనే ఉన్న చెట్టును ఢీకొని పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఖమ్మం పట్టణానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ (21), షేక్ సమీర్ (21), షేక్ యాసిన్ (18) ల తలలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్ అర్షద్ అలీ, ఎస్‌కే. కరీం, ఎస్‌కే. సల్మాన్‌లకు తీవ్ర గాయాలవ్వగా ఎండి. అత్తర్, ఎస్‌కే.ఆరీఫ్, ఎండీ. సోహెల్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నార్కెట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం 108 వాహనంలో నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సోహెల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ వెంకటయ్య తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం పాలన సంఘటన మండలంలోని ఐటిపాముల శివారులో జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సంఘటన సంబంధించి పోలీసులు తెలిపిన వివరణ ప్రకారం... నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన నిమ్మనుగోటి లింగయ్య (34) నకిరేకల్‌లో బైక్ మెకానిక్ షాపు నిర్వహిస్తున్నాడు. అదేరోజు రాత్రి నకిరేకల్ నుంచి చిట్యాలకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మార్గమధ్యంలో ఐటిపాముల గ్రామ శివారులోని పత్తి కంపెనీ సమీపంలో ఉన్న కల్వర్టు వద్దకు రాగానే విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న తుఫాన్ జీప్ అతివేగంగా వెళుతూ ఓవర్టేక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనాన్ని వెనకనుంచి ఢీ కొట్టింది. దీంతో లింగయ్య తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని, మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతన్నట్లు ఏఎస్ఐ ఆర్. అంజయ్య తెలిపారు.

బుచ్చిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో చిట్యాలలో జరిగిన నాలుగో వార్షికోత్సవ సమావేశంలో కవి రచయిత చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ముఖ్య అతిధుల చేతుల మీదుగా ఆదివారం తెలుగు తేజం జాతీయ విశిష్ట పురస్కారం అందుకున్నారు. సాహిత్య రంగానికి చేసిన కృషికి గుర్తింపుగా పురస్కారం అందుకున్నట్లు బుచ్చిరెడ్డి తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి సాహిత్యంలో అనేక కవితలు, పాటలు, సమీక్షలు వ్యాసాలు వంటి ప్రక్రియలు రాస్తున్నారు. పిల్లల కోసం బాలసాహిత్యంలో కూడావిశేషమైన కృషి చేస్తున్నారు. తనకు అవార్డు అందజేసినందుకు పుడమి సాహిత్య నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. బుచ్చిరెడ్డికి పురస్కారం రావడం పట్ల రచయితలు, కవులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

క్రీడలతో మానసిక ప్రశాంత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



క్రీడలు ఆడటం వలన మానసిక ప్రశాంతతకు ఎంత దోహదపడతాయని కొండ మల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ వేడుకలను ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు ఆడడం వలన వ్యక్తికి వ్యక్తికి మధ్య స్నేహం బంధం పెంపొందడంతో పాటు మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా క్రీడలు ఆడటం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆర్ జగన్‌నాయక్, పోస్ట్ జహంగీర్, ఫంగలాలయ్య, మంగ్యా నాయక్, ఎం. శ్రీను, బీ. శ్రీనివాస్, క్రీడల ఆర్గనైజర్స్ పంగ మల్లేష్ , లింగం, అశోక్, శివ , ఖదీర్, సేవ, చింటూ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బాదేపల్లి రాములు విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతపల్లి



గొడుకొండ్ల గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాదేపల్లి నీరంజన్, బాదేపల్లి లాలు గౌడ్ తండ్రి బాదేపల్లి రాములు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన బాదేపల్లి రాములుగౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములుగౌడ్ మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, నాంపల్లి మండల రైతు బంధు అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, వైస్ చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రంయాదవ్, మాస భాస్కర్, అండెకార్ అశోక్, ముద్దం కృష్ణయ్య, మల్లోజు జగన్, గుండెబొయిన శ్రీశైలం, సిమర్ల శ్రీను యాదవ్, తదితరులున్నారు.

భూ నిర్వాసితులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్

నవతెలంగాణ-డిండి



భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం వీరబోయినపల్లి కెనాల్ క్రింద ముప్పునకు గురైన భూనిర్వాసితులు 32మంది రైతులకు చెక్కులను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముంపునకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు, తాగు నీరు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. డిండి, నక్కలగండి ప్రాజెక్టులు, లిఫ్టులు పూర్తి అయితే రాష్ట్రంలో ఎక్కువ రిజ్వాయర్లు గల నియోజకవర్గంగా అవుతుందని చెప్పారు. రైతు బంధు, రైతు బీమా దేశానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, శిరందాసు కృష్ణయ్య, పీఏసీఎస్ చైర్మెన్లు తుం నాగార్జున్ రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పేర్వాల జంగారెడ్డి, తహసీల్దార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ

ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేసి ఎస్సై కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవకల సరిచేసి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం తప్పుగా వచ్చిన ఏడు ప్రశ్నలకు అభ్యర్థులందరికీ ఏడు మార్కులు కలపాలని డీవైఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవెంట్ సెలెక్షన్లో ఎత్తును కొలిచేందుకు తీసుకువచ్చిన డిజిటల్ విధానాన్ని రద్దు చేసి పాత మాన్యువల్ పద్ధతిలో కొనసాగించాలని, లాంగ్ జంప్ నాలుగు మీటర్స్‌గా కాకుండా 3.8 మీటర్స్‌ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 1600 బై 800 మీటర్స్ రన్‌ను చేదించిన అభ్యర్థులకు మెయిన్స్ ఎగ్జామ్‌కు అనుమతించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులను సైతం పెడచెవిన పెట్టి ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు అన్యాయం చేస్తుందన్నారు. ఈ రిక్రూట్మెంట్ విషయంలో జరిగిన అవకతవకలను సరిచేసి వెంటనే అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడగోజు శ్రీనివాస చారి, గుండాల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శులు మహేష్ వడ్డగాని, జిల్లా కమిటీ సభ్యులు పంది నరేష్, కార్లపూడి రాము, కార్తీక్, యాదగిరి, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



రాములుగౌడ్ విగ్రహా ఆవిష్కరణలో కేతావత్ భీల్యానాయక్

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండల పరిధిలో గల గొడకొండ్ల గ్రామానికి చెందిన బాదేపల్లి నిరంజన్, లాలు గౌడ్ సోదరుల తండ్రి రాములుగౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి టీపీసీసీ మెంబర్ కేతావత్ భీల్యా నాయక్ ముఖ్య అతిధిగా హాజరై విగ్రహాని ఆవిష్కరించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ భవాని పవన్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీల పోరం మండల్ అద్యక్షులు మునుకుంట్ల శేఖర్‌గౌడ్, ఖలిల్ భాయి, నాగేష్, చింతలమదార్, కిరణ్‌నాయక్, లక్ష్మి నారాయణ, రవి, మహేష్, లింగం, నరెందర్, మణి, జైపాల్ నాయక్, బిల్యా నాయక్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

యూత్ జోడు.. బూతు జోడు కార్యక్రమంలో భాగంగా యూత్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు దామెర జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడుల పార్టీ బలోపేతం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన జోడోయాత్ర కార్యక్రమాల గురించి వివరించి, యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్దాపురం జంగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిపంగి శ్రీనివాస్, పంతంగి సుధాకర్, దేవేందర్, వినోద్, సాయికుమార్, వెంకట్, రాము తదితరులు పాల్గొన్నారు.

అణచివేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదు

టీపీసీసీఈ ప్రధాన కార్యదర్శి దయాకర్

నవతెలంగాణగీ-నల్లగొండకలెక్టరేట్

జనరల్ స్థానాలలో కాకుండా రిజర్వేషన్ స్థానాలలో కూడా కొందరు చైతన్యం కలిగిన దళిత నాయకులను అణిచివేయాలని చూస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన అద్దంకి దయాకర్, కొండేటి మల్లయ్యలను ఆదివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ రిజర్వేషన్ స్థానాలలో ఇతరుల పెత్తనాన్ని సహించేది లేదని, అణచివేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మాత్రమే అందరికీ సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం దళిత సంఘాల నాయకులు పూలమాలలు, బొకేలు,



గజమాలతో అద్దంకి దయాకర్, కొండేటి మల్లయ్యలను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు కత్తుల తులసీదాస్, మాచర్ల సైదులు, గోలి సైదులు, కట్టెల శివకుమార్, పీ. పాండు, కందుల మోహన్, నరేందర్, అనంతం, ధర్మయ్య, అఖిల్, కొండల్, గుండా జలంధర్‌రెడ్డి, కొత్తపెల్లి మధు, కొత్తపల్లి సైదులు, ఇరిగి శంకర్ ,కొత్తపల్లి శంకర్ ఆర్ల సూర్యప్రకాష్, ఇరుగు మధు, పెరిక అంజయ్య, లింగాల వెంకన్న, భాస్కర్ ,సంజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు చివరి అవకాశం

నవతెలంగాణ- అర్వపల్లి

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్లుఅర్వపల్లి ఉన్నత పాఠశాలలో స్వీకరిస్తున్నామని పాఠశాల కో-ఆర్డినేటర్ జెల్లాప్రసాద్ ,సహాయ కో-ఆర్డినేటర్ సైరెడ్డి మల్లారెడ్డి లు తెలిపారు. పదో తరగతి లోపు చదువును మధ్యలో మానేసిన వారు రికార్డు సీటు,ఆధార్ కార్డు, పాస్ ఫోటో లతో అడ్మిషన్లు పొందవచ్చని, ఇంటర్ అడ్మిషన్ పొందేవారు పదో తరగతి మెమో,టి సి,ఆధార్ కార్డ్, ఫోటోలతో అడ్మిషన్ పొందాలని సూచించారు. చివరి అవకాశంగా జనవరి 9 నుండి, జనవరి13లోపు అర్వపల్లి ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని వారు కోరారు. వివరాలకు 9848847273ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

బీహార్ తరహాలో కుల గణన చేపట్టాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

బీహార్ ఆదర్శంగా తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని విద్యుత్తు బీసీ ఉద్యోగులు సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి బీహార్‌లో కుల గణన చేపట్టనున్నారని, దీన్ని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కుల గణన చేపట్టడం ద్వారా ఆయా కులాల ఆర్థిక సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయని, బడ్జెట్లో కూడా ఆయా కులాల అభివృద్ధికి నిధులు కేటాయించడం సులభతరం అవుతుందన్నారు. ఏ కులం శాతం ఎంత ఉంటే చట్టసభల్లో ఆ కులానికి అన్ని సీట్లు కేటాయించడానికి రాజకీయ పార్టీలకు కూడా మంచి అవకాశం దొరుకుతుందన్నారు. 56శాతం ఉన్న బీసీలకు కేవలం 17 శాతం సీట్లు మాత్రమే కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది బీసీ మహిళలు ఓటు హక్కు కలిగి ఉన్నారని కానీ శాసనమండలిలో గాని శాసనసభలో కానీ ఒక్క బీసీ మహిళ కూడా ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమన్నారు.



అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో హుజుర్ నగర్ రోడ్డులోని గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో అయ్యప్ప, శివ స్వాములకు 500 మంది స్వాములకు అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. స్వాములకు అన్నదాతలుగా సంక్రాతి ఫౌండేషన్ చిలుకూరు, వన్నా మల్లేశ్వరరావు, పద్మజ రాణి స్వాములకు అన్నదాతలుగా వ్యవరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, బర్మవత్ సీతారాం సింగ్, గడ్డం వెంకటసూర్యారెడ్డి, పట్టా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- గరిడేపల్లి

మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ 14 మంది ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఆదివారం దేవాలయం పాలక, కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. దేవాలయ అధ్యక్షులుగా కొంగరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కీత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తోడుపునూరి కృష్ణమూర్తి, కోశాధికారి జుట్టుకొండ చంద్రయ్య, కార్యదర్శి కీత కోటయ్య, సహాయ కార్యదర్శి తుమ్మల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులుగా మేళ్లచెరువు రామమూర్తి, ముఖ్య సలహాదారులుగా రాయప్రోలు శ్రీరామయ్య శర్మ, కార్యవర్గం ఓరుగంటి వెంకటరమణ, చింతకాయల రామచంద్రయ్య, రావుల రామయ్య, రుద్ర వెంకటేశ్వర్లు, రేఖ సోమయ్య, బాల్దూరి అంజయ్య, ఉద్దోజు రమేష్, పాలేల్లి సూరయ్య, గుండు సైదయ్య, మైలార్శెట్టి భద్రయ్య, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కీత జ్యోతి, రామారావు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాయాగ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-నాంపల్లి



హైదరాబాదు సాగర్ కాంప్లెక్స్‌లోని శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠాధిపతి శ్రీ మోళ్ళురి నవీన్ శర్మ ఆధ్వర్యంలో జరిగే మన్యు రుద్ర సహిత నవచండి మహాయాగ సమాహ్వాన పత్రికను నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవీందర్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాయాగం లోక కళ్యాణార్థమై, ధర్మ పరిరక్షణకై, జగన్మాత అమ్మవారి సంకల్పంతో శ్రీ మోళ్ళురి నవీన్ శర్మ ఆధ్వర్యంలో హస్తినాపురం ద్వారకా నగర్‌లోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఫిబ్రవరి నెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి మోళ్ళురి నవీన్‌శర్మ, పలువురు యాగ సభ్యులు, కాలనీవాసులు, చండీ సేన సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎఫ్‌బీ 19వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఫిబ్రవరి 23 నుండి 26వ తేదీ వరకు హైదరాబాదులో జరిగే ఏఐఎఫ్బి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ సమిఖాద్రి, పరంగి రాము లు తెలిపారు. అదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం దేశంలో ఒక సోషలిస్టు భావజాలాన్ని లౌకికత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు చైతన్యవంతం అయ్యే దిశగా తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి నెల 23,24,25,26 తేదీలలో జరగనున్న జాతీయ మహాసభలు అంకురార్పణ కానున్నాయని తెలిపారు. ఈ జాతీయ మహాసభలకు ప్రపంచంలోని 14 దేశాల నుండి ప్రతినిధులు మరియు దేశవ్యాప్తంగా 1450 మంది డెలిగేట్స్ హాజరవుతున్నట్లు తెలిపారు మహాసభలను జయప్రదం చేయుటకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అభిమానులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు. ఎండి షఫీ, ఏఐఏయంఎస్ జిల్లా అధ్యక్షురాలు. చెన్నబోయిన నర్సమ్మ, టియుసిసి జిల్లా నాయకులు. ఎండి జలీల్, యంఏ.అజీజ్, యండి. నాజీర్, సంతోష్, ఉదయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సేవలాల్ మహారాజ్ గుడి స్థలం జోలికొస్తే ఖబడ్దార్

నవతెలంగాణ-డిండి



డిండి మండల కేంద్రంలోని బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ గుడి, గుడి స్థలం జోలికి ఎవరు వచ్చిన ఊరుకునేది లేదని బంజారా డిండి మండలం మహిళ నాయకురాలు మాణికిభాయ్ హెచ్చరించారు. ఆదివారం ఆమె స్థానికంగా మాట్లాడారు. డిండి మండలంలోని సేవాలాల్ మహారాజ్ గుడి స్థలాన్ని ఎవరో గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు కబ్జా చేయాలనే ఆలోచనతో ఉన్నట్టు తెలుస్తుందని, అందుకే సేవాలాల్ మహారాజ్ గుడి పక్కనే ఉన్న వేప చెట్టును గతంలో ఎవరో తగలబెట్టారని తెలిపారు. గత వారం రోజుల క్రితం గుడి స్థలాన్ని జెసిబితో చదును చేశారని ఆమె ఆరోపించారు. బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ గుడిని, గుడి స్థలాన్ని కబ్జా చేయాలని దురుద్దేశంతో ప్రయత్నించినా, ఎవరైనా వాళ్లను ప్రోత్సహిస్తు వారికి అండగా నిలబడినా ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. వారి ప్రయత్నం మానుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి వారిని చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు మా కార్యచరణ ఉంటుందన్నారు. మూడవత్ భీముడు నాయక్ మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరి నెలలో 15వ తేదీన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బధ్యానాయక్, లక్‌పతినాయక్, రామునాయక్, మునావత్ శంకర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవ తెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని సరస్వతి విద్యా నిలయంలో చదువుకున్న 1999 - 2000 పదవ తరగతి పూర్వ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక పట్టణంలోని మన్నెం సదాశివరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో గురువులు బద్దం అశోక్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి లు మాట్లాడారు. చదువు ద్వారా సంఘర్షణ నేర్చుకొని సందర్శించడం ద్వారా జీవితాన్ని నేర్చుకొని ఏ రంగంలో ఉన్నప్పటికీ కూడాను ఆ రంగాలలో రాణించి అటు ఆర్థికంగా ఇటు సామాజికంగా అభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుబ్రహ్మయ్య, గురూజీ నారాయణరెడ్డి, విక్రం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎల్లారెడ్డి, విద్యార్థులు ముదిరెడ్డి సంతోష్ రెడ్డి, మిరియాల అశోక్ రెడ్డి, తప్పెట్ల విజయ్, చిరంజీవి, రంజిత్, రమణ, పెద్ది సంతోష్, పాముల వెంకన్న, నోముల జానీ, నోముల వెంకన్న, సురేష్ నాయక్ , వేణు ,సందీప్, ప్రవీణ్ రెడ్డి, సుమన్ ,శంకర్ ,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యంతో పని చేసి... కాంగ్రెస్‌ని గెలిపించాలి

నవతెలంగాణ-మణుగూరు

ఐక్యమత్యంతో పని చేసి, పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా ఉండి, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. అటు దేశం, ఇక్కడ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహిమూద్ ఖాన్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి సుధాకర్ రెడ్డి, మిట్టపల్లి నితిన్ కరకాగూడెం జడ్పీటీసీ కొమరం కాంతారావు, బట్ట విజయ గాంధీ, పోలేబోయినా శ్రీవాణి, కణితి కృష్ణ, గాదె కేశవరెడ్డి, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, గొడిషాల రామనాధం, బిక్షమయ్య, కృష్ణారెడ్డి, సర్పంచ్ కొడెం ముత్యమచారి, పాయం రామనర్సయ్య, పాల్గొన్నారు.

సీఎం ఓవర్సీస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

విదేశాల్లో ఉన్నత విద్యలను అభ్యసిస్తున్న మైనారిటీ విద్యార్థులు మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సీఎం ఓవర్సీస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆళ్ళపల్లి గ్రామం రెండో వార్డు మెంబర్ మొహమ్మద్ ఖయ్యుం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఐదు లక్షల రూపాయల లోపు కలిగి, గత ఏడాది 2022 ఆగస్ట్-డిసెంబర్‌లో అడ్మిషన్ పొందిన విద్యార్థులు మాత్రమే ఈ స్కాలర్ షిప్ పొందడానికి అర్హులని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి
- విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు



నవతెలంగాణ-బూర్గంపాడు

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బూర్గంపాడు మండలం ఉప్పు సాక గ్రామంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి సుమారు 400 కుటుంబాలు సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు, ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండవా కప్పి పార్టీలోకి సాదరంగా రేగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ పరిపాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ నిత్యం పేద ప్రజల, రైతుల, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారని ఆయన అన్నారు. ఈ నెల 18 నుండి రాష్ట్రవ్యాప్తంగా రెండో దశ కంటి వెలుగు కార్యకమం ప్రారంభం కానున్నదని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా 100 కోట్లు ఇచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ ఎంపీటీసీలు వల్లూరుపల్లి వంశీకృష్ణ, తోట మళ్ళ సునీత, సీనియర్ పార్టీ నాయకులు కామి రెడ్డి రామ కొండారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల యువ జన విభాగపు అధ్యక్షులు గోనెల నాని, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మ ణ్యం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.